# తెలంగాణ ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 13 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | ఆదివారం ఆగస్ట్ 23, 2026 | పేజీలు:12 | వెల.అమూల్యం/-


**తెలంగాణలో ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్‌ల బంద్**



2లో

**హైదరాబాద్‌లో 20 డార్క్ స్టోర్లలో ఆకస్మిక తనిఖీలు**



2లో



# రేవంత్ పర్యటనను కావాలనే అడ్డుకున్నారు!

- సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై ఖర్గే ఆగ్రహం.
- కేంద్రం కావాలనే రేవంత్ పర్యటనను అడ్డుకుందని ఆరోపణ.
- పర్యటనల ప్రధాన ఉద్దేశం పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే అని వ్యాఖ్య.
- విదేశీ పెట్టుబడులతో రాష్ట్రంతో పాటు దేశానికీ ప్రయోజనమని వెల్లడి.
- ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు రాజకీయాలకు అతీతంగా అనుమతులు ఇవ్వాలని సూచన.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తప్పుపట్టారు. పెట్టుబడులను ఆకర్షించడమే ఇటువంటి పర్యటనల ముఖ్య ఉద్దేశమని, వాటికి అనుమతి నిరాకరించడం అన్యాయమేనని మండిపడ్డారు. కేంద్రం కావాలనే రేవంత్ పర్యటనను అడ్డుకుందని ఆరోపించారు."వారు తమకు నచ్చిన వారికి అనుమతి ఇస్తారు. కానీ, తెలంగాణ ముఖ్యమంత్రికి మాత్రం ఇవ్వలేదు. అమెరికా లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన ఎంతోమంది ప్రవాస భారతీయులు ఉన్నారు. ముఖ్యమంత్రులు అక్కడికి వెళ్లి.. తమ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలని, పరిశ్రమలు స్థాపించాలని వారిని ఆహ్వానిస్తుంటారు. అదేవిధంగా.. పెట్టుబడులు పెట్టాలనుకునే వారు కూడా ఇటువంటి పర్యటనల సమయంలో ప్రభుత్వం నుంచి భూకేటాయింపులు, పన్ను రాయితీలను కోరుతుంటారు.అక్కడినుంచి పెట్టుబడులు వస్తే రాష్ట్రానికి, దేశానికే ప్రయోజనం. ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయి. రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం తప్పు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ.. పెట్టుబడులు దేశానికే కదా వస్తాయి" అని మీడియాతో మాట్లాడుతూ ఖర్గే పేర్కొన్నారు.

# భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ!

- భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కిషన్ రెడ్డి డిమాండ్.
- 22ఏ నిషేధిత భూముల పేరుతో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణ.
- ప్రైవేటు భూములను రాత్రికి రాత్రే 22ఏ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ.
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలపై కమిషన్ల ఆరోపణలు.
- భూవివాదాలపై బీజేపీ లీగల్ సెల్ ప్రజలకు అండగా ఉంటుందని వెల్లడి.



**హైదరాబాద్:**
రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా?

## దౌత్యం అంటే టీ20లే కాదు.. టెస్టులూ ఉంటాయి!

- అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘ ప్రక్రియలు -- జైశంకర్.
- భౌగోళిక రాజకీయ సమస్యలకు సహనం, దీర్ఘకాలిక వ్యూహం అవసరం.
- పశ్చిమాసియా యుద్ధం టీ20 కాదు.. టెస్ట్ సిరీస్‌లా మారింది.
- అనిశ్చిత ప్రపంచంలో 'డి-రిస్కింగ్' కీలకమని సూచన.
- ఎక్కువ భాగస్వాములు, సరఫరా మార్గాలతో రిస్క్ తగ్గించుకోవాలని పిలుపు.

**ఇంటర్నెట్ డెస్క్:**
దౌత్యం, భౌగోళిక రాజకీయాలను ఎల్లప్పుడూ త్వరిత ఫలితాల దృష్టితో అంచనా వేయలేమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. కొన్ని అంతర్జాతీయ సవాళ్లకు సహనం, దీర్ఘకాలిక నిబద్ధత అవసరమని చెప్పారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత దౌత్యనీతి 'టీ20 క్రికెట్'ను పోలి ఉందా? అనే ప్రశ్నకు ఆయన ఈమేరకు స్పందించారు.

2లో





2లో..

## ఆరోగ్యం బాలేకపోతే.. చాట్‌జీపీటీలో వెతికేస్తున్నారు..! - రాజ్‌నాథ్‌సింగ్

**ఇంటర్నెట్ డెస్క్:**
అనారోగ్యానికి గురైతే వైద్యుడి వద్దకు వెళ్లకుండా ఇంటర్నెట్, చాట్‌జీపీటీ లో లక్షణాలను వెతికి.. తమకు ఫలానా వ్యాధి ఉందని నిర్ధారించుకోవద్దని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు. అలా చూసుకునేవారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు. శనివారం నోయిడాలో ఆయన మాట్లాడుతూ..




## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

**హైదరాబాద్:**
నగరంలో ఘోర ప్రమాద ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. దీంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కూలిన భవన శిథిలాలు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ మీద పడిపోయాయి.

2లో



## అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం!

- అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తాం -- రంగనాథ్.
- నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఎవరినీ ఉపేక్షించం.
- నాలాల పక్కన 50 గజాల్లోనే ఏడంతస్తుల భవనాలు.
- కూలిన భవనం ఘటనలో ఇప్పటికే ఇద్దరి మృతి.
- చుట్టుపక్కల అక్రమ భవనాలపై త్వరలోనే చర్యలు.

2లో



## రానున్న ఐదు రోజులు వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక

**హైదరాబాద్:**
రాష్ట్రానికి వాతావరణ శాఖ వర్ష హెచ్చరికలు జారీ చేసింది. ఈ రోజు నుంచి ఈ నెల 26 వరకూ రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దానితో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాలలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపింది.



## విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారు!

- సీఎం రేవంత్ విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేశారంటూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శలు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ.
- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరని ఆరోపణ.
- 21,126 పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని వ్యాఖ్య.
- ఫీజు బకాయిలపై ఆగస్టు 24, 25న బీజేపీ దీక్షలు.

**హైదరాబాద్:**
రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ సర్కారు విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించిందని బీజేఎల్పీ నేత మహాఏశ్వర్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే రీయింబర్స్‌మెంట్ ఇస్తానన్న రేవంత్.. అది మరచి ఎలా దోచుకోవాలో చూస్తున్నారని మండిపడ్డారు. ఫీజు బకాయిలపై ఈనెల 24, 25 తేదీల్లో దీక్షలు చేస్తామని ఏలేటి హెచ్చరించారు. ఇక 22-ఏ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందన్నారు ఏలేటి.

మిగతాద్ది 2 లో



## కాంగ్రెస్ నోటీసుకు చిన్నారెడ్డి సమాధానం

- పార్టీ అధిష్ఠానానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్న చిన్నారెడ్డి.
- 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న నేతల బాధలనే చెప్పానని వివరణ.
- ఏఐసీసీ, టీపీసీసీ కార్యాలయాలను పవిత్ర దేవాలయాలుగా భావిస్తానని వ్యాఖ్య.
- పార్టీ అగ్రనేతలపై తనకు అపార గౌరవం ఉందని స్పష్టం.
- వ్యవహారాన్ని ఇంతటితో ముగించి షోకాజ్ నోటీసు ఉపసంహరించాలని విజ్ఞప్తి

మిగతాద్ది 2 లో




## కొండా సురేఖ సంచలన లేఖ!

- తనను, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపణ.
- ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- విచారణ జరుగుతుండగానే తనపై విమర్శలు చేయడంపై అభ్యంతరం.
- క్రమశిక్షణ కమిటీ నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా? పరిశీలించాలని కోరిన సురేఖ.
- తనపై జరుగుతున్న సామూహిక దాడులపై పార్టీ నాయకత్వం మౌనం వహించడంపై ఆవేదన.

టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. తనను, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు అవమానకరంగా వ్యాఖ్యలు చేయిస్తున్నారని, వారి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కమిటీ ఛైర్మన్ మల్లు రవికి విజ్ఞప్తి చేశారు.
టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ తనకు జారీ చేసిన నోటీసుకు ఇప్పటికే వివరణ సమర్పించినప్పటికీ, తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తుండటంపై కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెనుక ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న అసలు వ్యక్తులు ఎవరో నిష్పాక్షికంగా గుర్తించి, వారిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిగతాద్ది 2 లో

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

మొదటిపేజీ తరువాయి
ఈ ప్రమాదంతో అక్కడున్న వాళ్లంతా భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాలువను ఆనుకుని ఉన్న కేవలం 50 గజాల స్థలంలో ఈ భవనం నిర్మించ తలపెట్టినట్లు తెలుస్తోంది. భవనం కూలిపోవడంతో శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభం అయ్యాయి. ఇటు ఈ భవన నిర్మాణానికి అసలు అనుమతులు ఉన్నాయా? అనేదానిపై అధికారులు స్పందించాల్సి ఉంది. ఈ భవనాన్ని హాస్టల్ కోసం నిర్మిస్తున్నట్లు సమాచారం.

## హైడ్రా రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి
ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కూలిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.
అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇక ఎవరిని ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి. 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం. భవనాలు అన్ని నాలాను ఆనుకునే నిర్మించారు. బిల్డర్ సాజిద్ పరారీలో ఉన్నాడు. 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లకు ఇస్తున్నాడు" అని రంగనాథ్ తెలిపారు.
ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందాడు. బిల్డింగ్ యజమాని అందుబాటులోకి రాలేదు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు ఇచ్చారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం జరుగుతుంది. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోంది. చుట్టుపక్కల ఉన్న భవనాలను కూడా పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తాం. హాస్టల్ బిల్డింగులు నిర్మించి రెంట్‌కు ఇస్తుంటాడు సాజిద్.. అతనిపై ఇప్పటికే చాలా ఫిర్యాదులు ఉన్నాయి" అని రంగనాథ్ పేర్కొన్నారు.

## విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారు!

మొదటిపేజీ తరువాయి
(శనివారం, ఆగస్టు 22వ తేదీ) 'ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి' పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి.. మాట్లాడారు. ' విద్యార్థుల ఫీజు బకాయిల గురించి విద్యార్థుల సంతకాల సేకరణ, ఉద్యమాలు చేస్తుంది బీజేపీ. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేదు. పాఠశాలల్లో, యూనివర్సిటీలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే సీఎం విదేశీ పర్యటనలు చేస్తున్నారు.
21 వేల 126 బడులు శిథిలావస్తలో ఉన్నాయి. బంగారం అమ్ముకుని చదువులు చెప్పిస్తుంటే..ప్రభుత్వానికి పట్టడం లేదు. పీసీసీగా నువ్వు మాట్లాడిన మాటలేవి రేవంత్ రెడ్డి..?, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. 24, 25 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్ర కార్యాలయం ముందు రాంచందర్ రావు ఆధ్వర్యంలో దీక్ష చేస్తాం. ప్రజల కోసం ప్రభుత్వం మెడలు వంచుతాం' అని హెచ్చరించారు.

## దౌత్యం అంటే టీ20లే కాదు.. టెస్టులూ ఉంటాయి!

మొదటిపేజీ తరువాయి
"అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకున్నవి. భౌగోళిక రాజకీయ సమస్యలకు ప్రభుత్వాలు, మీడియా త్వరితగతిన పరిష్కారాలు కోరుకుంటాయి. కానీ వీటి పరిష్కారం సుదీర్ఘకాలంలో రూపుదిద్దుకుంటుంది. అదే సమయంలో టీ20 మాదిరి.. మీడియాకు స్వల్పకాలిక పరిణామాలను అందించాల్సిన అవసరం ఉంది. అయితే, వాస్తవ ప్రపంచంలో టెస్ట్ మ్యాచ్‌లూ ఉంటాయి. వాటి ఫలితాలు తక్కువ సమయంలో తేలిపోయేవి కావు. పశ్చిమాసియా యుద్ధం ఒక టీ20 మ్యాచ్‌లా ఉంటుందని అంతా భావించారు. కానీ అది ఏకంగా టెస్ట్ సిరీస్, అంతకంటే ఎక్కువ కాలం సాగే ప్రక్రియగా మారింది" అని పేర్కొన్నారు.

**భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యలు, మార్కెట్ అంతరాయాలతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల కోసం జైశంకర్ నాలుగు సూత్రాలను సూచించారు.**

- **అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడం వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల ప్రాధాన్య అంశంగా ఉండాలని చెప్పారు. 'డి-రిస్కింగ్' తన అతి పెద్ద మంత్రమని పేర్కొన్నారు.**
- **ఎక్కువ మంది భాగస్వాములు, అధిక సంఖ్యలో సరఫరా వనరులపై ఆధారపడాలని సూచించారు. ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఉంటే అంత సురక్షితంగా ఉంటారని తెలిపారు.**
- **ప్రపంచ మార్కెట్లు తరచూ భౌగోళిక రాజకీయాల వల్ల ప్రభావితమవుతాయనే విషయాన్ని అంగీకరించాలన్నారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటివి దీనికి ఉదాహరణలని తెలిపారు.**
- **అంతరాయాలు ఎప్పుడైనా కలగవచ్చని అంచనా వేసి.. ముందుగానే ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వైవిధ్యం పాటించి, పెట్టుబడులకు భద్రత కల్పించుకోవాలని చెప్పారు.**

## ఆరోగ్యం బాలేకపోతే.. చాట్‌జీపీటీలో వెతికేస్తున్నారు..! - రాజ్‌నాథ్‌సింగ్

మొదటిపేజీ తరువాయి
"ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం మంచి పరిణామమే. కానీ ఇంటర్నెట్‌లో కనిపించిన సమాచారంతోనే రోగ నిర్ధారణకు రావడం సరైంది కాదు. స్వల్పంగా ఛాతినొప్పి వచ్చినా.. ఆన్‌లైన్‌లో వెతికి తీవ్రమైన గుండె జబ్బు ఉందని కొందరు భయపడుతున్నారు. అదే నొప్పి.. ఆందోళన, కండరాల సమస్యల వల్ల కూడా రావచ్చు. కొందరు రోగులు వారికి ఉన్న లక్షణాలు చెప్పకుండా.. ఇంటర్నెట్‌లో చదివిన వ్యాధి పేరును వైద్యుడికి చెబుతున్నారు" అని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగులు.. స్థానిక భాషలోని పదాలతో లక్షణాలను చెప్పడం కూడా వైద్యులకు సవాలేనని రాజ్‌నాథ్ అన్నారు. ఛాతీలో 'దుక్ దుక్' గా ఉందని ఓ గ్రామీణుడు వైద్యుడికి చెప్పిన ఉదాహరణను ఆయన వివరించారు. వైద్య విద్యలో 'దుక్ దుక్' అనే లక్షణం గురించి ఎక్కడా ఉండదని చమత్కరించారు. యంత్రాలు శరీరంలో ఏం జరుగుతుందో గుర్తించగలవు.. కానీ రోగి మనసులోని భయం, ఆందోళనను అర్థం చేసుకోవడం వైద్యులకే సాధ్యమని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.

## కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీసుకు చిన్నారెడ్డి సమాధానం ఇదే..

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ తనకు ఇచ్చిన నోటీసుకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమాధానం ఇచ్చారు. ఆగస్టు 16న చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి వ్యతిరేకంగా తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు.
"ఏఐసీసీ, టీపీసీసీ కార్యాలయాలను పవిత్ర దేవాలయాలుగా భావించాను. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఖర్గే నాకు దేవుళ్లతో సమానం. అలాంటి వారికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రశ్నే లేదు, అలాంటి పరిస్థితి ఉత్పన్నం కాదు.
ఈ రెండేళ్ల 8 నెలల్లో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనుభవిస్తున్న బాధలు చెప్పాను. 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న నాయకుల మనోభావాలను వ్యక్త పరిచాను. ఎవరిపైనా అనుచిత వాఖ్యలు చేయలేదు. నాకు ఆ అలవాటు, అవసరం లేదు. ఈ వ్యవహారాన్ని ఇంతటితో ముగించి ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని చిన్నారెడ్డి చెప్పారు.

## రానున్న ఐదు రోజులు వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి
ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, నల్గొండ, సూర్యాపేటలో వేగంగా బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.
అదే విధంగా కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములు, మెరుపులు వచ్చేటప్పుడు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని వాతావరణ శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.

## కొండా సురేఖ సంచలన లేఖ!

మొదటిపేజీ తరువాయి
**అటు విచారణ.. ఇటు విమర్శలు**
పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణ కొనసాగుతున్న సమయంలోనే.. తనపై బహిరంగంగా విమర్శలు చేయడం, రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, తనపై చర్యలు తీసుకోవాలని మీడియా ముందు డిమాండ్ చేయడం ద్వారా క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అనే అంశాన్ని కూడా కమిటీ పరిశీలించాలని సురేఖ కోరారు.
"పార్టీ క్రమశిక్షణపై నాకు పూర్తి గౌరవం ఉంది. అదే సమయంలో, ఒక సీనియర్ బీసీ మహిళా నాయకురాలైన నాపై తీవ్ర మాటలతో సామూహిక దాడులు జరుగుతున్నప్పుడు పార్టీ నాయకత్వం మౌనం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నా రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇస్తూ, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మీడియా ముందుకు రావడం వెనుక ఉన్న ఉద్దేశాలను కూడా పార్టీ నాయకత్వం పరిశీలించాలి" అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి కట్టుబడి ఉన్న పార్టీ అని, ఆ విలువలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పార్టీ క్రమశిక్షణా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ కోరారు.

## భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ!

మొదటిపేజీ తరువాయి
ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమీషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమీషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయి" అని కిషన్ రెడ్డి అన్నారు.

## మూసీ నది నీటి ప్రవాహంలో కొట్టుకు వచ్చిన గుర్తుతెలియని మృతదేహం..!



హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ మూసీ నదిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. నది మధ్యలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి, అది పురుషుడిదిగా గుర్తించారు. మృతుడి వివరాలు, మృతికి గల కారణాలపై అంబర్‌పేట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.
హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో మూసీ నదిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. శనివారం (ఆగస్టు 22) నది మధ్యలో మృతదేహం కొట్టుకురావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అంబర్‌పేట్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు.
మూసీ నదిలో ప్రవాహం మధ్యలో మృతదేహం ఉండటంతో దాన్ని బయటకు తీసేందుకు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మృతదేహం ఓ పురుషుడిదిగా పోలీసులు భావిస్తున్నారు. అయితే మృతుడి వయసు, పేరు, చిరునామా తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. మృతుడి వివరాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఆయన ఎక్కడి నుంచి వచ్చారు? మూసీ నదిలోకి ఎలా చేరుకున్నారు? ప్రమాదవశాత్తూ నదిలో పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టామన్నారు.
మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు పోలీసులు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మృతికి గల అసలు కారణంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు మూసీ నదిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలానికి చేరుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను గుర్తించి సమాచారం అందించేందుకు కూడా చర్యలు చేపడుతున్నారు.

## రూ. 150 కోట్ల అవినీతి : బార్ కౌన్సిల్ చైర్మన్‌పై సంచలన ఆరోపణలు




తెలంగాణాలోని నల్సార్ లా యూనివర్సిటీ 2026 విద్యార్థులపై చర్యల వివాదంలో భంగపడ్డ బీజేపీ ఎంపీ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (BCI) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ న్యాయవాది, బీసీఐ కో-ఛైర్మన్ వై.ఆర్. సదాశివ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఛైర్మన్ మనన్ మిశ్రానాయకత్వంలో బీసీఏ ప్రతిష్ట, ప్రమాణాలు దిగజారిపోయాయని ఆరోపించారు.
మిశ్రా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయనకు ఒక లేఖ రాయడం కలకలం రేపింది. ఈ సందర్భంగా ట్రస్ట్ పనితీరుపై కూడా రెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. ఆ ట్రస్ట్ నిష్క్రియంగా మారిందని, కౌన్సిల్ నిధులలో సుమారు రూ. 150 కోట్లు కొత్తగా సృష్టించబడిన ట్రస్ట్‌కు మళ్లించారని ఆరోపించడం సంచలనంగా మారింది.
తక్షణమే లేదా కనీసం ఈ లేఖ అందిన 15 రోజుల్లోపు రాజీనామా చేయాలని సదాశివ రెడ్డి తన లేఖలో కోరారు. అలాగే తాను లేవనెత్తిన అంశాలను పరిశీలించడానికి BCI ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత రికార్డులను ముందుగానే సభ్యుల ముందు ఉంచాలని కూడా ఆ లేఖలో కోరారు.

**నిధుల స్పెషల్ ఆడిట్**
బీసీఐ, బీసీఐ ట్రస్ట్ PEARL-First ఖాతాలపై కాగ్ (CAG - Comptroller and Auditor General of India) ప్యానెల్‌లోని స్వతంత్ర సంస్థతో ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ప్రతిపాదించారు. ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నాటి నుండి ఇప్పటివరకు జరిగిన లావాదేవీలపై ఈ ఆడిట్ జరగాలని, ఆ నివేదికను సభ్యులందరికీ అందించడంతో పాటు బహిరంగపరచాలని కూడా యాన డిమాండ్ చేశారు. అలాగే లా కాలేజీలు, యూనివర్సిటీలు లేదా మేనేజ్‌మెంట్‌ల నుండి ఎలాంటి విరాళాలు, ప్రాసెసింగ్ ఫీజులు లేదా చెల్లింపులను బిసిఐ లేదా దానికి అనుబంధ ట్రస్ట్‌లు స్వీకరించకుండా తక్షణమే నిలిపివేయాలన్నారు.

### ఛైర్మన్‌పై సదాశివ రెడ్డి ప్రధాన ఆరోపణలు

- **బీసీఐలో నియామకాలను ఎటువంటి పారదర్శకమైన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ లేకుండానే చేపట్టారని ఆరోపించారు.**
- **బిసిఐ ట్రస్ట్‌ను నిష్క్రియం చేసి, దాదాపు రూ.150 కోట్ల కౌన్సిల్ నిధులను కొత్తగా ఏర్పాటు చేసిన ట్రస్ట్‌కు మళ్లించినట్లు పేర్కొన్నారు.**
- **అనుమతులు లేదా రెన్యూవల్స్ కోసం వచ్చే లా కాలేజీల నుండి నిరంతరం విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.**
- **బీసీఏ ఆధ్వర్యంలో నడిచే సంస్థల్లో కీలక పదవులను మనన్ మిశ్రా తన కుటుంబ సభ్యులకు కేటాయించారని విమర్శించారు.**
- **నాల్సార్ లా యూనివర్సిటీ గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్‌పై సరైన ఆధారాలు లేకుండానే బిసిఐ చర్యలు తీసుకుందని ప్రశ్నలు లేవనెత్తారు.**
- **రాష్ట్ర బార్ కౌన్సిళ్లలో గ్రూపులు మరియు వర్గపోరును ప్రోత్సహిస్తున్నారని కౌన్సిల్ నాయకత్వంపై ఆరోపణలు చేశారు.**

## ఎద్దుకు అంతిమ సంస్కారాలు.. బోరున ఏడ్చిన రైతు

అన్నదాతకు కన్నీళ్లు మిగిలిచ్చింది ఓ దుక్కిటెద్దు. ఎద్దు పాముకాటుకు గురై మరణించింది. దీంతో రైతు బోరున విలపిస్తున్నాడు. వరంగల్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. పశువైద్య సిబ్బంది బ్రతికించాలని ప్రయత్నం చేసినా సక్సెస్ కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన ఇతర వివరాలు చూస్తే..
అన్నదాతకు దుక్కిటెద్దే కుడి భుజం.. ఆ ఎద్దుతో అరకకట్టి నాగలిదున్నితేనే నాలుగు మెతుకులు నోటిలోకి పోతాయి. వరంగల్ జిల్లాలో ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో దుక్కిటెద్దు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయింది.. పాముకాటుకు గురైన ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో ఆ రైతు బోరున విలపించాడు..మృతి చెందిన ఎద్దుకు అంతిమ సంస్కారాల నిర్వహించారు. ఈ విషాద సంఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం శివాజీనగర్ గ్రామంలో జరిగింది. సంజీవ్ అనే రైతు తన పొలంలో వ్యవసాయ పనులు నిమగ్నం అయ్యాడు. తన జోడెద్దులను పొలం వద్దే కట్టేశాడు. అదే సమయంలో తన దుక్కిటేద్దును పాము కాటేసింది. పాము కాటేసి పరుగులు పెడుతున్న దృశ్యాలు గమనించిన ఆ రైతు.. వెంటనే పశువైద్య సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వైద్య సేవలు అందించెలోపే ప్రాణాలు కోల్పోయింది. దుక్కిటేద్దు ప్రాణాలు కోల్పోవడంతో రైతు సంజీవ్ బోరుణ విలపించాడు. మృతిచెందిన ఆ ఎద్దును ఖననంచేసి అంతిమ సంస్కారాలు నిర్వహించారు..

## హైదరాబాద్‌లో 20 డార్క్ స్టోర్లలో ఆకస్మిక తనిఖీలు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: క్యూర్ పరిధిలోని 20 డార్క్ స్టోర్లలో 'టీజీ-సేఫ్' ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. బిగ్ బాస్కెట్, బ్లింకిట్, జెప్టో స్టోర్లలో ఈ తనిఖీలు జరిగాయి. పరిశుభ్రత నిర్వహణలో లోపాలను అధికారులు గుర్తించారు. ఆహార పదార్థాల స్టోరేజ్ మేనేజ్‌మెంట్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తేలింది. అంతేకాకుండా స్టోర్లలో గడువు ముగిసిన ఆహార పదార్థాలను గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించిన స్టోర్లకు నోటీసులు అందజేశారు. అనుమానాస్పద ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించిన అధికారులు, వాటిని పరీక్షించి ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణలో ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్‌ల బంద్

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో ఆటో, క్యాబ్, పాఠశాల వ్యాన్ డ్రైవర్ల దీర్ఘకాలిక న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని టీఎస్టీయూసీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎంకె.బోసు డిమాండ్ చేశారు. అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు కార్మిక సంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి తలపెట్టిన డ్రైవర్ల నిరవధిక బంద్ విజయవంతానికి కార్మికలోకం కదిలి రావాలని పిలుపునిచ్చారు. తెదేపా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త నల్లెల కిశోర్ ఆధ్వర్యంలో శనివారం దోమలగూడలోని తెలుగుదేశం నగర పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బంద్ గోడపత్రికలు ఆవిష్కరించి మాట్లాడారు.
ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలు ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనలు విరమించుకోవాలన్నారు. ప్రైవేటు రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం ఇస్తామన్న రూ.12 వేలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆటో, క్యాబ్ మీటరు ఛార్జీలు పెంచాలనే తదితర డిమాండ్లతో బంద్ కొనసాగనుందని చెప్పారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ బాల్‌రాజ్‌గౌడ్, కనకరత్నం, శంకర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ సంచలన వ్యాఖ్యలు

**ట్రైనెట్ న్యూస్ -- 22 ఆగస్టు 2026**
హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, ప్రజా స్థలాల పరిరక్షణ విషయంలో హైడ్రా తన దూకుడును కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేసిన తాజా వ్యాఖ్యలు నగరంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యంగా అంజయ్య నగర్ ప్రాంతంలో నిర్మాణాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కడి నివాసితుల్లో ఆందోళన కలిగించాయి.

**50 గజాల స్థలంలో ఐదు అంతస్తులు నిర్మించడం దారుణం**
అంజయ్య నగర్‌లో కేవలం 50 గజాల స్థలంలో ఐదు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపట్టడం ఏ విధంగానూ సమంజసం కాదని రంగనాథ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇలాంటి నిర్మాణాలు భవిష్యత్తులో అనేక సమస్యలకు కారణమవుతాయని ఆయన స్పష్టం చేశారు. చిన్న విస్తీర్ణంలో పెద్ద భవనాలు నిర్మించడం వల్ల రహదారులపై ఒత్తిడి పెరగడం, పార్కింగ్ సమస్యలు, మురుగునీటి పారుదల ఇబ్బందులు, అగ్నిప్రమాదాల సమయంలో అత్యవసర సేవలకు అంతరాయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.
అక్రమ నిర్మాణాలను కేవలం భవనాల సమస్యగా చూడకుండా, మొత్తం నగర ప్రణాళికకు సంబంధించిన అంశంగా పరిగణించాల్సిన అవసరం ఉందని హైడ్రా అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలపై నియంత్రణ అవసరమని పేర్కొంటున్నారు.

**అన్ని ఇళ్లను తొలగిస్తామన్న వ్యాఖ్యలపై చర్చ**
అంజయ్య నగర్‌లో ఉన్న ఇళ్ల విషయంలో కూడా హైడ్రా కమిషనర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు కారణమయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను తొలగించే చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే ప్రతి ఇంటి విషయంలోనూ నిర్మాణ అనుమతులు, భూమి స్వరూపం, ప్రభుత్వ రికార్డులు, నిర్మాణ నిబంధనలు వంటి అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
ఒక ప్రాంతంలో ఇళ్లు తొలగించే పరిస్థితి ఏర్పడితే అక్కడ నివసిస్తున్న కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. అనేక సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న ప్రజలు తమ ఇళ్లను కోల్పోయే పరిస్థితి వస్తే వారి జీవనాధారం, పిల్లల విద్య, కుటుంబ భద్రత వంటి అనేక అంశాలు ప్రశ్నార్థకంగా మారుతాయి. అందువల్ల అధికారుల చర్యలు చట్టపరమైన ప్రక్రియకు అనుగుణంగా, పారదర్శకంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు అవసరమా?**
హైదరాబాద్‌లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం కొత్త సమస్య కాదు. నగరంలోని అనేక ప్రాంతాల్లో చిన్న



స్థలాల్లో అనేక అంతస్తుల భవనాలు నిర్మించడం కనిపిస్తోంది. కొన్నిసార్లు భవన నిర్మాణానికి అనుమతి ఒక విధంగా తీసుకుని, వాస్తవ నిర్మాణం మాత్రం అందుకు భిన్నంగా చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
ఇలాంటి పరిస్థితుల్లో అధికారుల పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరం ఉంది. నిర్మాణం పూర్తయిన తర్వాత కూల్చివేతల కంటే, నిర్మాణం ప్రారంభ దశలోనే నిబంధనలను ఉల్లంఘించకుండా అడ్డుకోవడం ఉత్తమ మార్గమని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు.
అదేవిధంగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు, మధ్యవర్తులు, నిర్మాణదారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరగాలని పలువురు కోరుతున్నారు. కేవలం ఇళ్లను కూల్చివేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని, అక్రమ నిర్మాణాలకు కారణమైన వ్యవస్థపై కూడా చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

**ప్రజల భద్రతే ప్రధానమని అధికారుల వాదన**
హైడ్రా ప్రధాన ఉద్దేశ్యం నగరంలోని ప్రజా ఆస్తులను రక్షించడం, ఆక్రమణలను అరికట్టడం, నగర మౌలిక వసతులను కాపాడటం. ముఖ్యంగా చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, రహదారులు వంటి ప్రజా అవసరాల స్థలాలను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.
అయితే ప్రజల ఆస్తులకు సంబంధించిన చర్యల్లో అత్యంత జాగ్రత్త అవసరం. నిబంధనలను ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, నిజాయితీగా ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు అన్యాయం జరగకుండా ప్రతి కేసును విడివిడిగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

**అంజయ్య నగర్‌పై అందరి దృష్టి**
రంగనాథ్ వ్యాఖ్యలతో ప్రస్తుతం అంజయ్య నగర్ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 50 గజాల స్థలంలో ఐదు అంతస్తుల నిర్మాణాలు ఎలా వచ్చాయి? వాటికి అనుమతులు ఉన్నాయా? నిర్మాణ నిబంధనలు పాటించారా? భవనాలకు అవసరమైన పార్కింగ్, భద్రతా ప్రమాణాలు ఉన్నాయా? అనే ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి.
అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడిస్తే అనేక అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది. ఏ నిర్మాణం చట్టబద్ధమైనది, ఏది నిబంధనలకు విరుద్ధమైనది అనే విషయంలో స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.
కూల్చివేతలకంటే ముందే శాశ్వత పరిష్కారం అవసరం
హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల సమస్యకు కేవలం కూల్చివేతలే పరిష్కారం కాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి నిర్మాణాలు పునరావృతం కాకుండా కఠినమైన పర్యవేక్షణ, వేగవంతమైన అనుమతుల పరిశీలన, నిర్మాణ దశలోనే తనిఖీలు, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం అవసరం.
ప్రజలు కూడా నిబంధనలను తెలుసుకుని నిర్మాణాలు చేపట్టాలి. తక్కువ స్థలంలో ఎక్కువ అంతస్తులు నిర్మిస్తే ఆస్తి విలువ పెరుగుతుందనే ఆలోచనతో భద్రతా ప్రమాణాలను విస్మరించడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
మొత్తంగా అంజయ్య నగర్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల సమస్యను మరోసారి ముందుకు తెచ్చాయి. 50 గజాల్లో ఐదు అంతస్తుల నిర్మాణం దారుణమని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అధికారులు తీసుకునే తదుపరి చర్యలు ఏమిటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.
చట్టబద్ధమైన నిర్మాణాలను రక్షిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై మాత్రమే న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అదే సమయంలో నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రత---ఈ మూడు అంశాలకు సమతుల్యత కల్పించాల్సిన అవసరం ఉంది.

# కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశాలు

**ట్రైనెట్ న్యూస్ -- 22 ఆగస్టు 2026**
తెలంగాణ రాష్ట్రాన్ని విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో భాగంగా ప్రముఖ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత విద్యాసంస్థగా పేరుగాంచిన కేంబ్రిడ్జ్‌తో తెలంగాణకు విద్యా, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరింత అనుబంధాన్ని పెంచుకోవడంపై చర్చలు జరిగినట్లు సమాచారం.
తెలంగాణలోని విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరిగినట్లు తెలుస్తోంది. రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో కేంబ్రిడ్జ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో సహకారం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ప్రపంచస్థాయి విద్యపై దృష్టి**
తెలంగాణలో విద్యారంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో పేర్కొంటూ వస్తున్నారు. హైదరాబాద్ ఇప్పటికే సాంకేతిక, ఔషధ, పరిశోధన, సమాచార సాంకేతిక రంగాల్లో ప్రపంచస్థాయి గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో విద్యా రంగంలోనూ హైదరాబాద్‌ను అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి కేంబ్రిడ్జ్ వంటి విశ్వవిద్యాలయాలతో సంబంధాలు మరింత బలపడటం ఉపయోగకరంగా మారనుంది.
సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ప్రస్తుత కాలంలో కేవలం సంప్రదాయ విద్య సరిపోదని, పరిశోధన, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు కొత్త అవకాశాలు కల్పించే అంశాలపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.
పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యం
తెలంగాణలో పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై కూడా చర్చలు జరిగినట్లు సమాచారం. వ్యవసాయం, ఆరోగ్యం, కృత్రిమ మేధస్సు, జీవసాంకేతిక రంగం, పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో పరిశోధనకు విస్తృత అవకాశాలు ఉన్నాయి.
ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల అనుభవాన్ని రాష్ట్ర



విద్యాసంస్థలకు అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉంది. సంయుక్త పరిశోధనలు, విద్యా మార్పిడి కార్యక్రమాలు, అధ్యాపకుల పరస్పర సహకారం, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ వంటి అంశాలు భవిష్యత్తులో కీలకంగా మారవచ్చు.

**తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలు**
తెలంగాణకు చెందిన అనేక మంది విద్యార్థులు ఇప్పటికే ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. అయితే విదేశీ విద్యకు వెళ్లే ప్రతి విద్యార్థికి సమానమైన అవకాశాలు లభించడం లేదనే అభిప్రాయం కూడా ఉంది. ప్రతిభావంతులైన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు మరింత అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.
కేంబ్రిడ్జ్ వంటి సంస్థలతో విద్యా భాగస్వామ్యాలు ఏర్పడితే తెలంగాణ విద్యార్థులకు ప్రపంచస్థాయి నిపుణులతో పనిచేసే అవకాశం లభించవచ్చు. అంతేకాకుండా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బోధనా ప్రమాణాలు, పరిశోధనా విధానాలు, విద్యా నిర్వహణలో కూడా మార్పులు తీసుకురావడానికి ఈ సహకారం ఉపయోగపడే అవకాశం ఉంది.
యువతకు నైపుణ్య శిక్షణ
ప్రస్తుత ప్రపంచంలో ఉద్యోగ మార్కెట్ వేగంగా మారుతోంది. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయడం ప్రభుత్వాలకు పెద్ద సవాలుగా మారింది. తెలంగాణలో యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో కేంబ్రిడ్జ్ అధికారులతో జరిగిన చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది.
విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. ఈ అంశాల్లో అంతర్జాతీయ అనుభవాన్ని తెలంగాణకు అనుసంధానం చేయడం ద్వారా యువతకు ప్రయోజనం కలగవచ్చు.
హైదరాబాద్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం
హైదరాబాద్ నగరం ఇప్పటికే దేశంలోని ప్రముఖ విద్యా, సాంకేతిక, పరిశోధనా కేంద్రాల్లో ఒకటిగా ఉంది. ఐటీ సంస్థలు, పరిశోధనా సంస్థలు, ఉన్నత విద్యాసంస్థలు, వైద్య విద్యా కేంద్రాలు నగరానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకొచ్చాయి.
ఈ బలాన్ని మరింత పెంచి హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా, పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సంబంధాలను పెంచుకోవడం ఈ లక్ష్య సాధనలో ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చు.
రాష్ట్ర అభివృద్ధిలో విద్యకు కీలక పాత్ర
ఏ రాష్ట్ర అభివృద్ధికైనా విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కీలకమైన పునాదులు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను తయారు చేయడంతో పాటు కొత్త ఆవిష్కరణలకు విద్యాసంస్థలు కేంద్రాలుగా మారాలి. ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన విద్యా విధానాలను అధ్యయనం చేసి వాటిలోని ఉత్తమ అంశాలను తెలంగాణకు అనుగుణంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.
కేంబ్రిడ్జ్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన సమావేశాలు ఈ దిశలో ప్రాధాన్యమైనవిగా భావిస్తున్నారు. అయితే సమావేశాల్లో చర్చించిన అంశాలు కార్యరూపం దాల్చినప్పుడే వాటి పూర్తి ప్రయోజనం రాష్ట్రానికి లభిస్తుంది. కేవలం అవగాహన ఒప్పందాలు లేదా సమావేశాలకే పరిమితం కాకుండా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే కార్యక్రమాలు అమలు కావాలని విద్యారంగ నిపుణులు కోరుతున్నారు.
మొత్తంగా తెలంగాణను విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశాలు మరో ముఖ్యమైన ఘట్టంగా నిలిచాయి. ఈ చర్చల ద్వారా తెలంగాణ విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలు, రాష్ట్ర విద్యాసంస్థలకు అంతర్జాతీయ సహకారం, పరిశోధన రంగానికి కొత్త ఊపు లభిస్తే అది భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

## ప్రజారాజ్యంలో కలిసి పనిచేశాం

**చిరంజీవితో నా అనుబంధం ప్రత్యేకం..**

కరీంనగర్: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి. శనివారం మైత్రి హోటల్‌లో చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్‌రావు కేక్ కట్ చేసి చిరంజీవి అభిమానులకు స్వీట్లు తినిపించారు. అనంతరం అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లతో కలిసి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవితో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. ప్రజారాజ్యం పార్టీలో ఉన్న సమయంలో చిరంజీవితో కలిసి పనిచేశామని, ఆ రోజుల్లో తమ మధ్య మంచి సాన్నిహిత్యం ఏర్పడిందని గుర్తుచేశారు. “చిరంజీవితో నాకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉంది. ప్రజారాజ్యం పార్టీలో కలిసి పనిచేశాం. ఆయనతో మా కుటుంబానికి కూడా మంచి అనుబంధం ఉంది” అని రాజేందర్‌రావు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో రాబోయే రోజుల్లో మరింతగా రాణించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ మెగాస్టార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లుగుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్, ఇక్రమ్ సికిందర్, కళ్లేపల్లి శారద బాలరాజు, గంటమిడిదొడ్డి కపిల్ మాధవ,గాలిపెల్లి కుమార్ శ్రీనివాసు రావనవేని సంపత్, సముద్రాల రమణారావు, జల్లోజు శ్రీనివాస్, పత్యం రాజేష్, వేముల శ్రీనివాసు, సలీం తిప్పారపు శ్రీనివాస్, కనకరాజు, కాసారపు కిరణ్ కుమార్, గండి గణేష్ రాకేష్, సలీం, కోహెడ వేణు, మీసా రమాదేవి కర్రె పావని, పోరండ్ల రమేష్ సత్తినేని శ్రీకాంత్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ‘సి’ డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో మణికుమార్ సీసీ వర్సెస్ ఆజాద్ సీసీ జట్లు తలపడ్డాయి.






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 22 :**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ‘సి’ డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో మణికుమార్ సీసీ వర్సెస్ ఆజాద్ సీసీ జట్లు తలపడ్డాయి.
మణికుమార్ సీసీ తరఫున ప్రతీక్ రాజనేని, వనం ప్రభాత్ నాయుడు చివరి వరకు పోరాడి జట్టును విజయం దిశగా నడిపించారు.
ముందుగా బ్యాటింగ్ చేసిన ఆజాద్ సీసీ 50 ఓవర్లలో 201/8 పరుగులు చేసింది. మణికుమార్ సీసీ బౌలర్ ప్రతీక్ రాజనేని 10 ఓవర్లలో 38 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.



202 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మణికుమార్ సీసీ ప్రారంభ దశలో 7 వికెట్లకు 59 పరుగులతో కష్టాల్లో పడింది. అయితే కెప్టెన్ తరుణ్ రెడ్డి, వనం ప్రభాత్ నాయుడు తమ పోరాట స్ఫూర్తితో జట్టును ఆదుకున్నారు.
కెప్టెన్ నాగరం తరుణ్ రెడ్డి 43 బంతుల్లో 33 పరుగులు, అందులో 6 ఫోర్లు సాధించాడు. మరోవైపు వనం ప్రభాత్ నాయుడు 41 బంతుల్లో అజేయంగా 51 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి.
వీరి పోరాటంతో మణికుమార్ సీసీ 49.3 ఓవర్లలో 209 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

## అద్భుత విజయం -- సూర్య జట్టు దుమ్మురేపింది!



**ట్రైన్ నెట్ న్యూస్ 22 ఆగస్టు 2026**
( ఖఅఙవస ఖఅఅస్త్రసఙఎ)..టామ్‌వర్త్ లీగ్‌లో సూర్య జట్టు మరో ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పటివరకు జరిగిన 19 మ్యాచ్‌లలో 17 విజయాలు సాధించి అద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతోంది.
ఈ మ్యాచ్‌లో మొదట బౌలింగ్ చేసిన సూర్య తన అసాధారణ బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టును కేవలం 74 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. సూర్య 9 ఓవర్లు బౌలింగ్ చేసి, 3 మెయిడిన్లు వేసి, కేవలం 38 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. అదనంగా 4 పరుగులు మాత్రమే వచ్చాయి. అతని అద్భుతమైన బౌలింగ్ కారణంగానే ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు చేయలేకపోయింది.
సూర్య బౌలింగ్‌లో వేగం, నియంత్రణ, కచ్చితత్వం అద్భుతంగా కనిపించాయి. వరుసగా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి బ్యాటింగ్‌ను పూర్తిగా దెబ్బతీశాడు. 6 వికెట్ల ఘన ప్రదర్శన ఈ మ్యాచ్‌లో సూర్యను ప్రత్యేక ఆకర్షణగా నిలిపింది.
ప్రత్యర్థి జట్టు 74 పరుగులకు ఆలౌట్ కావడంతో సూర్య జట్టుకు విజయానికి 75 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. లక్ష్యాన్ని సులభంగా ఛేదించి సూర్య జట్టు ఘన విజయం సాధించింది.
ఈ విజయానికి నాయకత్వం వహించిన కెప్టెన్ విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. అలాగే అద్భుతమైన బౌలింగ్‌తో జట్టు విజయానికి ప్రధాన కారణమైన ఆల్‌రౌండర్ సూర్యకు ప్రత్యేక అభినందనలు.
19 మ్యాచ్‌లు -- 17 విజయాలు అంటే జట్టు ప్రదర్శన ఎంత అద్భుతంగా ఉందో అర్థమవుతుంది. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.
కెప్టెన్ విజయ్‌కు, ఆల్‌రౌండర్ సూర్యకు మరియు మొత్తం జట్టుకు హృదయపూర్వక అభినందనలు.

# పవర్ ఎగ్జిబిషన్--2026



టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వేదికగా నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ ట ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.
ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐఏఎస్ టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు బి. శివాజీ, డా. ఎం. నరసింహులు, కృష్ణా రెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌లో విద్యుత్ రంగంలోని ఆధునిక సాంకేతికతలు, భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులు, స్మార్ట్ మీటరింగ్, ఈవీ ఛార్జింగ్ వ్యవస్థలు తదితర అంశాలను ప్రజలకు ప్రదర్శిస్తున్నారు.

త్రినేత్ర తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 23, 2026
www.trinetnews.com

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

-ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి-డ్రగ్స్ నిర్మూలనపై శనివారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ ద్వారా మాయమాటలు చెప్పి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ తదితర వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే సంబంధిత లావాదేవీలను నిలిపివేసి డబ్బును రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి యువత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ శ్రీనివాసరావు కోరారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి



అలవాట్లను అలవర్చుకుని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే పండుగలు, వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్సై ఎం. పుష్పరాజ్, సర్పంచ్ లోకోటి సుబ్బారావు, ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, సైబర్ క్రైమ్ వారియర్ సంజయ్ కుమార్, వార్డు సభ్యులు, వీడీసీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇలియాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పల్లె రమేష్ గౌడ్..



రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తనయులు మహమ్మద్ ఇలియాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ పాల్గొని ఇలియాస్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలియాస్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలియాస్ ప్రజల కోసం, ప్రజల మధ్య నిరంతరం సేవలందిస్తూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ముందుకు సాగాలని పల్లె రమేష్ గౌడ్ అభిలషించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీని కూడా పల్లె రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల పాల్వంచ మండల అభివృద్ధి కోసం రూ. 28 కోట్ల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, మండల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో పాల్వంచ మండలంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ జన్మదిన వేడుకలు..

-సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి తనయుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి మహమ్మద్ ఇలియాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఇలియాస్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, యువతకు ఆదర్శంగా నిలుస్తూ రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం అనంతరం వృద్ధాశ్రమాన్ని సందర్శించిన నాయకులు అక్కడి వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. వారికి పాలు, పండ్లు పంపిణీ చేసి కొంత సమయం వారితో గడిపారు. వృద్ధుల ఆశీస్సులు తీసుకున్నారు. వృద్ధుల పట్ల ఆప్యాయత, మానవత్వంతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థినులకు క్రీడా సామగ్రి అందజేత కామారెడ్డి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు విద్యార్థినులకు క్రీడా సామగ్రిని అందజేశారు. పాఠశాలకు ఖో-ఖో పోల్స్, వాలీబాల్ సామగ్రితో పాటు ఇతర స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. భిక్నూరులో 55 యూనిట్ల రక్తదానం మహమ్మద్ ఇలియాస్ జన్మదిన వేడుకల్లో భాగంగా భిక్నూరు మండల కేంద్రంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు 55 యూనిట్ల రక్తదానం చేశారు. రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో



ఎంతో విలువైనదని, ఒక్క యూనిట్ రక్తం కూడా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. యువత రక్తదానంతో పాటు ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహమ్మద్ ఇలియాస్ జన్మదినాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పేదలు, రోగులు, వృద్ధులు, విద్యార్థులకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సేవా స్ఫూర్తిలో భాగమని పేర్కొన్నారు. ప్రజా సేవకు, యువత సంక్షేమానికి ఇలియాస్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో పసికందు మృతి.. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన..



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో పసికందు మృతి చెందడం కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. లింగంపేట మండలం ఎక్కపల్లి గ్రామానికి చెందిన స్వరూప (20), భర్త సరిచంద్, శుక్రవారం రాత్రి ప్రసవం కోసం కామారెడ్డి జీజీహెచ్‌లో చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో ఆమెకు నార్మల్ డెలివరీ జరిగి మగ శిశువు జన్మించినప్పటికీ, అప్పటికే శిశువు మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. ప్రసవం విషయంలో సర్జరీ చేయాలని కుటుంబ సభ్యులు కోరినప్పటికీ వైద్యులు అందుకు అంగీకరించకుండా నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించారని, దీంతో శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే తమ బిడ్డ మృతికి కారణమంటూ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై ఆసుపత్రి అధికారులు స్పందించి పూర్తి వివరాలను వెల్లడించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అయితే శిశువు మృతికి అసలు కారణం ఏమిటనే విషయం వైద్యుల అధికారిక వివరణ, వైద్య రికార్డులు మరియు విచారణ అనంతరం స్పష్టత రావాల్సి ఉంది.

## లింబూర్‌వాడిలో ఘనంగా అన్నాభావు సాఠే 106వ జయంతి..



కామారెడ్డి జిల్లా దోంగ్లి మండలం లింబూర్‌వాడి గ్రామంలో శనివారం ప్రజాకవి, రచయిత, సామాజిక ఉద్యమకారుడు అన్నాభావు సాఠే 106వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభావు సాఠే, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. అన్నాభావు సాఠే తన రచనలు, పాటలు, కథల ద్వారా అణగారిన వర్గాల ప్రజల సమస్యలను సమాజం దృష్టికి తీసుకువచ్చిన గొప్ప ప్రజాకవిగా గుర్తింపు పొందారని అన్నారు. సమాజంలో అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా తన సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శివరెడ్డి, ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజా బహుదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి వేడుకలు..

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడ్వాయి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు పొద్దుటూరి నవీన్‌రెడ్డి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల రెడ్డి సంఘం కార్యదర్శి పులగం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన విద్యా, సామాజిక సేవలు చిరస్మరణీయమని అన్నారు. రెడ్డి కులస్తులకు ఆయన ఒక మార్గదర్శకుడని, నేటి యువతకు ఆయన జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రెడ్డి సంఘం క్యాషియర్ దేమే రాజిరెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర



తొలి తెలుగు కొత్వాల్‌గా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సుదీర్ఘకాలం సేవలందించారని తెలిపారు. 1869 ఆగస్టు 22న జన్మించిన ఆయన విద్యావ్యాప్తి, సామాజిక సేవలకు విశేష కృషి చేశారని చెప్పారు. రెడ్డి హాస్టల్‌ను స్థాపించడంతో పాటు వెనుకబడిన వర్గాలు, మహిళల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలు, వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేశారని వివరించారు. ఆయన సేవలను గుర్తించిన నాటి నిజాం ప్రభుత్వం 'రాజా బహదూర్' బిరుదుతో సత్కరించిందని తెలిపారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని, విద్య, సామాజిక సేవల రంగాల్లో యువత మరింత చురుగ్గా భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు పొద్దుటూరి నవీన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏనుగు మోహన్‌రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం ప్రచార కార్యదర్శి కందడి ప్రవీణ్‌రెడ్డి, మండల కార్యదర్శి పులగం రవీందర్‌రెడ్డి, క్యాషియర్ దేమే రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల సంఘ సభ్యులు నిమ్మల రాజు, సుధాకర్‌రెడ్డి, సిద్దిరామరెడ్డి, రాజిరెడ్డి, నారాయణరెడ్డి, చిన్న గంగారెడ్డితో పాటు వివిధ గ్రామాలకు చెందిన రెడ్డి సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ..



మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా బీబీపేట, దోమకొండ మండల కేంద్రాల్లో మెగా అభిమాని కొరివి నరసింహులు ముదిరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొరివి నరసింహులు మాట్లాడుతూ. మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చిరంజీవి తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకోవడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా నూతన తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. చిరంజీవి మరిన్ని మంచి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించాలని కోరారు. చిరంజీవి అభిమానులుగా ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని, భవిష్యత్‌లో కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, రాజు, ఎల్లయ్య, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ డివిజన్ రెవెన్యూ ఉద్యోగులకు పిలుపు..

**-ఆగస్టు 23న పోచంపాడులో రెవెన్యూ కాంక్లేవ్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు ఆగస్టు 23న నిజామాబాద్ జిల్లా పోచంపాడులో నిర్వహించనున్న రెవెన్యూ కాంక్లేవ్‌కు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పాలన అధికారుల సంఘం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ గ్రామ పాలనాధికారుల సంఘం అధ్యక్షులు దాసరి సాయిలు మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు, విధులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు ఈ కాంక్లేవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులందరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు లచ్చిరెడ్డి అధ్యక్షతన ఈ రెవెన్యూ కాంక్లేవ్ జరగనుంది. ఉద్యోగుల సమస్యలు, పరిపాలనకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కిషోర్, ఉపాధ్యక్షులు సత్యం, శ్రీనివాస్, కోశాధికారి కపిల్‌తో పాటు పలువురు జీపీఓలు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని కాంక్లేవ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఫార్మసీ కౌన్సిల్ సభ్యునిగా చిలువేరి మారుతి నియామకం..

**-రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ**



తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ సభ్యునిగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చిలువేరి మారుతిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఫార్మసీ కౌన్సిల్ సభ్యులుగా ఐదుగురికి ప్రభుత్వం అవకాశం కల్పించగా, అందులో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చిలువేరి మారుతికి స్థానం లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. జిల్లాకు చెందిన వ్యక్తికి రాష్ట్రస్థాయి కీలక బాధ్యత లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిలువేరి మారుతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఫార్మసీ కౌన్సిల్ సభ్యునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఫార్మసీ రంగానికి చెందిన పెద్దలు, శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫార్మసీ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అశ్వారావుపేటలో హద్దులు దాటిన అక్రమ ఇసుక దందా: మైనర్ల చేతిలో ట్రాక్టర్లు.. కళ్లప్పగించిన అధికారులు!

అశ్వారావుపేట మండలంలో అక్రమ ఇసుక రవాణా నిత్యకృత్యంగా మారింది. ఆర్టీఓ (రవాణా శాఖ), పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల కళ్లముందే ఎటువంటి కాగితాలు, పత్రాలు లేని ట్రాక్టర్లు యథేచ్ఛగా రోడ్లపై నడుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల అండదండలతో అక్రమార్కులు ప్రజలకు రావలసిన సహజ వనరుల ఆదాయానికి గండి కొడుతూ కోట్లు ఆర్జిస్తున్నారు.?తనిఖీలు లేవు.. పత్రాలు లేని వాహనాలకు అడ్డూ లేదు!రవాణా శాఖ అధికారులు కనీసం రహదారులపైకి వచ్చి వాహనాల కాగితాలను తనిఖీ చేసిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, చివరకు నంబర్ ప్లేట్లు కూడా లేని ట్రాక్టర్లను మైనర్లు నడుపుతుంటే అధికారులు ఏ రకమైన నిద్రపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అప్పుడప్పుడు పోలీసులు నామకార్థం తనిఖీలు చేసి నామమాత్రపు కేసులు, ఫైన్లకే పరిమితం చేస్తున్నారే తప్ప, ఈ అక్రమ రవాణాను శాశ్వతంగా అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.?రాజకీయ అండదండలతో చెలరేగుతున్న మాఫియా ఇసుక అక్రమ రవాణా వెనుక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన మైనింగ్ రాయల్టీని కొల్లగొడుతూ, తమ స్వార్థం కోసం నాయకులు ఈ దందాను





ప్రోత్సహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులతో ఉన్న పరిచయాలు, రాజకీయ ఒత్తిళ్లతో చట్టాన్ని తమ జేబులో పెట్టుకుని అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు. ?రోడ్లపై మృత్యుఘంటికలు -- మైనర్ల చేతిలో వాహనాలు ఎటువంటి పర్మిషన్లు లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ కనీసం వయస్సు కూడా లేని మైనర్ యువకులు ఇసుక ట్రాక్టర్లను నడుపుతూ రోడ్లపై మృత్యుఘంటికలు మోగిస్తున్నారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు తోలుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?అధికారుల నిర్లక్ష్యం - నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు కళ్లముందే ఈ అక్రమ రవాణా జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. మామూళ్ల మత్తులో జోగుతున్నారా లేక అధికారులకు చీమకుట్టినట్టైనా లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకూ ఈ దందా హద్దులు దాటుతున్నప్పటికీ నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారే తప్ప కఠిన చర్యలు శూన్యమని విమర్శిస్తున్నారు.?రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?మైనర్ల చేతికి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లు ఇవ్వడం, లైసెన్సులు లేకపోవడం వల్ల ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని బాటసారులు, వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. రేపు ఏదైనా విపత్తు జరిగి అమాయకుల ప్రాణాలు పోతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? ట్రాక్టర్ యజమానులా? లేక కంటిముందే అక్రమాలు జరుగుతున్నా మౌనం వహిస్తున్న అధికారులా? అని ప్రజలు నిలదీస్తున్నారు.?ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. లైసెన్స్ లేకుండా, మైనర్లతో ట్రాక్టర్లు నడిపిస్తున్న యజమానులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి. అశ్వారావుపేట మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలి. మళ్లీ ఈ వ్యవహారం పునరావృతం కాకుండా అక్రమ వాహనాలను సీజ్ చేసి, నిర్భయంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మండల ప్రజల ప్రాణాలను, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిజనుల పోడు భూముల్లో బలవంతపు ప్లాంటేషన్ ఆపాలి..

**-జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి**

**పోడు రైతుల జోలికొస్తే తీవ్ర పరిణామాలు**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**భూములు ఇవ్వకుంటే ఎర్రజెండాలు పాతి స్వాధీనం చేసుకుంటాం**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు**

గిరిజనులు వారసత్వంగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో అటవీ అధికారులు చేపడుతున్న బలవంతపు ప్లాంటేషన్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాకు సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ మద్దతు తెలిపారు. ధర్నాలో చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తరతరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పోడు భూములను అధికారులు బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన గిరిజన రైతుల భూముల్లో వారి అనుమతి లేకుండా ప్లాంటేషన్ చేపట్టడం అన్యాయమని విమర్శించారు. పోడు రైతుల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గిరిజనుల హక్కులను కాపాడాలని, పోడు భూముల్లో బలవంతపు ప్లాంటేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఫారెస్ట్ అధికారులతో నాయకులు చర్చలు జరిపారు. గిరిజనుల పోడు భూముల్లో బలవంతంగా ప్లాంటేషన్ చేపట్టబోమని అధికారులు హామీ ఇచ్చినట్లు చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ.. గిరిజనులకు హక్కుగా రావాల్సిన భూములను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి గిరిజనులకు భూములు ఇవ్వకపోతే ఎర్రజెండాలు పాతి భూములను స్వాధీనం చేసుకునే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌తో పాటు నాయకులు సుభాష్, రమేష్, గణేష్, సీట్యా, కమల, సరోజ, శారద తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట 100 పడకల ఆసుపత్రికి బాబూ జగజ్జీవన్ రామ్ గా నామకరణం చేయాలి

అశ్వారావుపేట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ని పార్టీలకు అతీతంగా అందరూకలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్య ఉద్దేశం ఏమిటి అనగా అశ్వారావుపేట వంద పడకల ఆసుపత్రి కి బాబు జగ్జీవన్ రామ్ ఏరియల్ హాస్పిటల్ గా నామకరణం చేయాలని, అలాగే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం హాస్పిటల్ లోపల ఏర్పాటు చేయడం గురించి చర్చించడం జరిగింది. చర్చలో పాత ఎంపీడీవో ఆఫీస్ నుంచి కొత్త ఎంపీడీవో ఆఫీస్ ,ఎమ్మార్వో ఆఫీస్, గిరిజన భవనం ,ఐ సి డి ఎస్ ఆఫీస్ ,ఎమ్మెల్యే క్వార్టర్స్ ఇప్పుడు నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి కూడా పేరాయిగూడెం వాసులవేనని, దేనికి కూడా మేము ఏమీ



కోరలేదు. కావునా ఇప్పుడు ఆ ఇళ్ల పక్కన నిర్మిస్తున్నటువంటి ఈ ఒక్క 100 పడకల ఆసుపత్రికి బాబు జగ్జీవన్ రామ్ పేరు పెట్టి మాకు తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది . అలాగే కుదిరితే రింగ్రోడ్డు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక కూడా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరడమైనది . దీనిపై ఎమ్మెల్యే జారే గారు స్పందించి నా వంతుగా నేను కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. దీని కొరకు మన కౌన్సిలర్లు నార్లపాటి మహేష్, నార్లపాటి మౌనిక( రాంబాబు), నార్లపాటి దివాకర్, కో ఆప్షన్ సభ్యురాలు తగరం నిర్మల పూర్తి బాధ్యత తీసుకొని ఎమ్మెల్యేతో లోకల్ నాయకులతో కొట్లాడి అయినా ఈ కార్యక్రమాలు రెండు పూర్తి చేస్తారని కోరుతూ, ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లిన వారిలో జుజ్జూరపు రాంబాబు , నార్లపాటి సుబ్బారావు,కలపాల బాబురావు, నార్లపాటి నాగరాజు ,నార్లపాటి సోమరాజు, తగరం హరి, గంధం ఆనంద్,నార్లపాటి రామకృష్ణ, నార్లపాటి సురేష్,నార్లపాటి నవీన్, తగరం నాగరాజు, మోటూరి రాజేష్, సంతోషం, అయినంపూడి ప్రదీప్ ,నార్లపాటి బన్ను, నార్లపాటి

## మానవత్వం చాటుకున్న ఖాదీరాబాద్ 12వ వార్డు సభ్యురాలు పల్లె సురేఖ

ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండలం ఖాదీరాబాద్ గ్రామంలో మంచి మనసు చాటుకున్న 12వార్డు సభ్యురాలు పల్లె. సురేఖ - యాదగిరి,సంగారెడ్డి జిల్లా, వట్పల్లి మండలం,ఖాదిరాబాద్ గ్రామంలోని దాసరి యాదయ్య కుమారుడు ఇటీవల ఆగస్టు 20 తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది, ఆ విషయం తెలుసుకున్న ఆమె వారి కుటుంబాన్ని పరామర్శించి, 50కేజీ ల బియ్యం బస్తా అందజేయడం జరిగింది. ,



# జీవో 97 రద్దు చేయాలి.. పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలి

**- మండల వ్యాప్తంగా కదిలి వచ్చిన పార్టీ శ్రేణులు**

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బతీసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మండల పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు హైవే రోడ్డుపై రాస్తారోకో చేపట్టడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మండల వ్యాప్తంగా కదిలి వచ్చి పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో 97తో పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ దెబ్బతింటుందని, విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవద్దని, పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ఈ నల్ల జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి ఆధ్వర్యంలో అశ్వారావుపేట తహసీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయుకులు భూక్య ప్రసాదు, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, జూపల్లి రామరణ రావు,గుడవర్తి వెంకటేశ్వరరావు, జాలిపల్లి శ్రీరామ్ మూర్తి,



జక్కుల రాంబాబు, మందపాటి మోహన్ రెడ్డి,మోటూరి మోహన్,ఆరెపల్లి గోవింద్, పాలవలస జీవన్ రావు, శెట్టిపల్లి రఘురాం, తగరం జగన్నాథం, సోమని రమేష్, బాలి కిరణ్, ఉప సర్పంచ్ సంగీతం రాజు,మాజీ సర్పంచ్ సోని ప్రసాద్, శ్రీకాళహస్తి,అప్పారావు, తోట వెంకటస్వామి, గెడ్డం మంగరాజు, మనోహర్, కొనాకళ్ల గంగయ్య, పార్టీ శ్రేణులు, విద్యార్థి, యువజన నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట పట్టణంలో నూతనంగా ఏర్పడిన ఎస్ వి మార్ట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)**



ఆందోల్ నియోజకవర్గం అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా కోట నరేష్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన యస్ వి మార్ట్ ను గౌరవ మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి మార్ట్ ను ప్రారంభం చేయడం జరిగింది వారితో పాటుగా వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )గారు మాజీ కౌన్సిలర్ న్యాయవాది అల్లే శ్రీకాంత్ గారు కోట సాయిబాబా గారు గజవాడ రాజేశ్వర్ గారు, బీపేట సంపత్ కుమార్ గారు, పోల రఘునాథ్ గారు, కోవూరి విజయ్ కుమార్ గారు, పురం రఘు గారు, గంగోత్రి శ్రీనివాస్ గారు, గాజుల పవన్ కుమార్ గారు, గొర్లకాడి కుమార్ గారు ఇంకా ఇతర పెద్దలు కుటుంబ సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు చెల్మెడ అనిల్ కుమార్**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని భూపాలపల్లి జిల్లాలో దళిత జర్నలిస్టు పుల్ల రవీందర్ ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడిన ఘటనను తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు చెల్మెడ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. జర్నలిస్టు పుల్ల రవీందర్ ఇంట్లోకి చొరబడి దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. జర్నలిస్టులు



ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దాడి ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి గురైన జర్నలిస్టుకు రక్షణ కల్పించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టు పుల్ల రవీందర్‌పై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం తరపున చెల్మెడ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

# మేజర్ సర్జరీలు కూడా చేయగలిగే పూర్తిస్థాయి వైద్య కేంద్రాలుగా కమ్యూనిటీ సెంటర్లు మంత్రి దామోదర రాజనర్సింహ



ఏరియా హాస్పిటళ్లు, డిస్ట్రిక్ట్ హాస్పిటళ్లు అభివృద్ధి చెందాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. టీచింగ్ హాస్పిటళ్లతో సమానంగా స్థానికంగానే ప్రజలకు వైద్య సేవలకు అందించే అవకాశం జిల్లా, ఏరియా హాస్పిటళ్లకు ఉందని మంత్రి పేర్కొన్నారు. టీచింగ్ హాస్పిటళ్లలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తే.. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 1616 మంది స్పెషలిస్ట్ డాక్టర్లను రిక్రూట్ చేశామని మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లు, సిబ్బందితో పాటుగా అవసరమైన అన్ని సౌకర్యాలను కూడా కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ ( డి ఎస్ హెచ్ ) పరిధిలోని ప్రభుత్వ హాస్పిటళ్ల పనితీరు, వైద్య సేవలు, మౌలిక వసతులు, మానవ వనరులు, పరికరాలు తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, అన్ని జిల్లాల డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ( డి సి హెచ్ ఎస్ లు),

# తూర్పుగౌని ముదిరాజ్ సంఘము కు ఆనుకొని ఉన్న కందకము ఆక్రమించుకొని ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమ కట్టడలు

**- వార్డు ప్రజలు సంఘం సభ్యులు అడ్డుకొని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు**

ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణంలోని తూర్పు గౌని ముదిరాజ్ సంఘానికి ఆనుకొని ఉన్న కందకం ఖాళీ స్థలాన్ని ( శ్రీ అయ్యప్ప విజయ్ ) అక్రమంగా ఆక్రమించి, ఎటువంటి అనుమతులు లేకుండా చేపడుతున్న అనధికార నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయించి, చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా అత్యవసర ఫిర్యాదు. మహోదయులకు, మేము జోగిపేట పట్టణంలోని తూర్పు గౌని ముదిరాజ్ సంఘంకు చెందిన సభ్యులము. మా సంఘ ప్రాంగణానికి ఆనుకొని, వెనుక వైపున ఉన్న కందకం ఖాళీ స్థలాన్ని శ్రీ అయ్యప్ప విజయ్ ఎటువంటి హక్కు పత్రాలు, స్వామ్య ఆధారాలు లేదా చట్టబద్దమైన మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా ఆక్రమించి, అక్కడ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ అక్రమ ఆక్రమణ మరియు నిర్మాణ విషయమై ఇప్పటికే ఒకసారి గౌరవ కమిషనర్ గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు/వినతిపత్రం సమర్పించాము. దానిపై స్పందించిన గౌరవ కమిషనర్ గారు స్వయంగా స్థలాన్ని సందర్శించి, సంబంధిత వ్యక్తిని పనులు నిలిపివేయాలని స్పష్టంగా ఆదేశించినప్పటికీ, ఆ ఆదేశాలను పూర్తిగా లెక్కచేయకుండా ప్రస్తుతం మళ్లీ ఎవరికీ తెలియకుండా, ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా నిర్మాణ



పనులను ప్రారంభించారు. ఇది సాధారణ నిర్మాణ వివాదం కాదని, ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ఖాళీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, అధికారుల ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ నిర్మాణం కొనసాగిస్తున్న తీవ్రమైన విషయం అని మా సంఘం తరపున తెలియజేస్తున్నాము.


# జోగిపేట పట్టణంలో నూతనంగా ఏర్పడిన ఎస్ వి మార్ట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)**





ఆందోల్ నియోజకవర్గం అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా కోట నరేష్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన యస్ వి మార్ట్ ను గౌరవ మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి మార్ట్ ను ప్రారంభం చేయడం జరిగింది వారితో పాటుగా వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )గారు మాజీ కౌన్సిలర్ న్యాయవాది అల్లే శ్రీకాంత్ గారు కోట సాయిబాబా గారు గజవాడ రాజేశ్వర్ గారు, బీపేట సంపత్ కుమార్ గారు, పోల రఘునాథ్ గారు, కోవూరి విజయ్ కుమార్ గారు, పురం రఘు గారు, గంగోత్రి శ్రీనివాస్ గారు, గాజుల పవన్ కుమార్ గారు, గొర్లకాడి కుమార్ గారు ఇంకా ఇతర పెద్దలు కుటుంబ సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు


# విద్యార్థుల భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లు, ఇతర వాహనాల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు కామారెడ్డి ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేయడంతో పాటు డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న పలు ఆటోలు, ఇతర వాహనాలను అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్ చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు.




తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన, నిబంధనలకు అనుగుణమైన వాహనాల్లోనే ప్రయాణిస్తున్నారో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. వాహనదారులు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోకుండా, రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, వాహనదారులు రవాణా శాఖకు సహకరించి విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వి బి జి రామ్ జి రద్దు చేయాలి




సంక్షేమ పథకాలు అమలు చేయాలి పెనుబల్లి ఆగస్టు 22 2026 తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం చలమల సూర్యనారాయణ భవన్ పెనుబల్లిలో గాయం తిరుపతి రావు అధ్యక్షతన శనివారం జరిగింది ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన12 సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులకు గాని పేదలకు గాని చేసిందేమీ లేదని ఆయన అన్నారు ప్రజల నడ్డి విరిసి వసూలు చేస్తున్న జీఎస్టీ పనులను కూడా కార్పొరేట్ వాళ్లకు రాయితీలు ఇస్తున్నారు వ్యవసాయ కార్మికుల మీద భారాలు వేస్తున్నారని ఆయన అన్నారు వామ పక్షాలు వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాడి సాధించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ బిల్లు తెచ్చి కేంద్రం 60 శాతం భరిస్తుంది రాష్ట్రాలు 40% భరించాలని షరతు పెట్టి అమలుకు పూనుకోవడం అంటే ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు లేకుండా చేయడమేనని ఆయన అన్నారు రాష్ట్రాలు తమ అవసరాలకు బడ్జెట్ లేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం ప్రతినెల 2 లక్షల కోట్లు జీఎస్టీ పన్నులు వసూలు చేస్తూ సంపన్నులకు కార్పొరేట్లకు రాయితీలుస్తూ వ్యవసాయ కార్మికులకు పేదలకు ఉపాధి పని లేకుండా చేస్తుందని ఆయన అన్నారు పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వి బి జి రాంజీ బిల్లు రద్దు చేయాలని 125 రోజులకు పని దినాలు పెంచామని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 86 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తున్నారని న్యాయం జరగాలంటే మూడు లక్షల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వమే రేషన్ షాపుల ద్వారా ప్రతి కుటుంబానికి 30 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర వస్తువులు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు విద్య వైద్యం కోసం ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ప్రతినెలా10 వేలరూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు పేదలకు ప్రతినెల సంక్షేమం కోసం ఇచ్చే పదివేల రూపాయలు భారతదేశం లోనే పారిశ్రామిక రంగం సేవారంగం ఉత్పత్తి రంగం అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం వల్ల భారత దేశంలోని సాధారణ ప్రజలకి ఏ మేలు జరగదని పేదలకి సంక్షేమ పథకాలను వర్తింపజేయడం వల్ల భారతదేశ జిడిపి పెరుగుతుందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి మున్సిపాలిటీలలో కూడా ఉపాధి హామీ పనిని వంద రోజులు నుంచి 150 రోజులకు పెంచి 400 రూపాయలు రోజుకూలి ఇస్తానన్న మాటను నిలబెట్టుకోవాలి ప్రతి మహిళకు ప్రతినెలా 2500 రూపాయలు ఇస్తానన్న హామీని అమలు చేయాలి సామాజిక పెన్షన్లన్నీ4000 కి పెంచాలి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇస్తానన్న 12 వేల రూపాయలను వ్యవసాయ కార్మికులందరికీ ఇవ్వాలి ఇందిరమ్మ ఇల్లు అరులైన పేదలందరికీ స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టివ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కోసం గోదావరి మీద ఆనకట్ట కట్టి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో గత కార్యక్రమాలు భవిష్యత్ కర్తవ్యాలు ఎజెండాను డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా చర్చించి సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 31 వ తారీకు ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాజిరి శ్రీను గారు కోరారు గిరిజన గిరిజనేతల పేదలకు పోడు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు పులి కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు కువ్వారపు లక్ష్మణరావు బండి వేలాద్రి దాట్ల రాంబాబు వడ్డెగ బజారు అనుమోలు కృష్ణయ్య సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠల్ పాల్గొన్నారు

# పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అడ్డా

**- పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్**

**- అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం....**

**- గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారు.**



శనివారం గాంధీభవన్ నుంచి పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ప్రజలకే అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం దాదాపు 88,384 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతి నెల 1832.06 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. నూతన రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా 18,365 మంది చేరారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం అని,గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల గృహ జ్యోతి కింద పంపిణీ చేస్తున్నాము.500 గ్యాస్ పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఉచిత ప్రయాణం త్వరలో కుట్టుమిషన్ల పంపిణీ బి ఆర్ఎస్ నాయకులు ఎన్ని ఊసరవెల్లి రాజకీయం చేసిన ఎగిరేది పరకాల గడ్డమీద రేవూరి జెండా 10 సంవత్సరాల ప్రభుత్వంలో ఒక రేషన్ కార్డు ఇయ్యకుండా ఏ మొఖం పెట్టుకొని ఓటర్ల దగ్గరికి పోయి ఓట్ల అడుగుతారు నేను ప్రశ్నిస్తున్న? ఇప్పటికైనా కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆలోచించి విమర్శలు మానుకొని ప్రజల గురించి ఆలోచించాలని పత్రికాముఖంగా నేను తెలియజేస్తున్నా.

# వరంగల్ జిల్లాలో ప్రజావాణి దరఖాస్తులకు విముక్తి ఎప్పుడు?

**- రైతు రోదన పెండింగ్ ఫైల్ గుట్టపై కలెక్టర్ తక్షణ జోక్యం భూభాదిత రైతుగా ఉగ్ర స్వరం**

**- జిల్లాలో ఏళ్ల తరబడి న్యాయం కోసం ఎదురుచూసిన, మళ్లీ నియోజకవర్గాల్లో, మండలాల్లో ప్రజావాణి దరఖాస్తు చేస్తే న్యాయం జరుగుతుందా?...**

**- రైతు:, కూస సుదర్శన్...**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్పేట గ్రామానికి చెందిన, రైతు ఆవేదన మళ్లీ మళ్లీ ప్రజావాణి గడపకు తట్టవలసి వస్తుంది. కానీ నా భూ సమస్య పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి రైతులకు చివరి ఆశగా మారింది. అయితే ఆ ఆశ కూడా ఇప్పుడు నిరాశగా మారుతుందని, బాదిత రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజక వర్గం చెన్నారావుపేట మండల పరిధి కాదర్ పేట గ్రామం నుండి పొద్దున్నే లేచి ఉదయం ఏడు గంటలకే జిల్లా కేంద్రానికి చేరుకొని తన గోడును వినిపిస్తున్నారు.ఒక పేద డిసబ్లేడ్ రైతుగా కూలీ పనులు మానుకొని అప్పులు చేసి ప్రయాణ ఖర్చులు భరిస్తూ ప్రజావాణిలో ఎన్నో దరఖాస్తులు సమర్పిస్తున్నామని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. కానీ వెంటనే నా ఫైల్ పురోగతిపై దరఖాస్తు ఫిర్యాదికి సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అయితే వాస్తవంగా ఆచరణలో ఇది కనిపించడం లేదని రైతు కన్నీటి పర్యంతమయ్యారు."నా దరఖాస్తు ఏ అధికారి వద్ద ఉంది? మీరు ఏం చర్యలు తీసుకున్నారు? తదుపరి దశ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం లేక రైతుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారు. వారంలో పరిష్కరించాల్సిన సమస్య ఒక నెల లేదా సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉండటం పరిపాలన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన వాపోయారు.గత అనుభవాలే పునరావృతమవుతున్నాయా ఇది కొత్త సమస్య కాదు. గతంలో కూడా ఎన్నో దరఖాస్తులు సమర్పించినప్పటికీ న్యాయం చేయలేదని ఆయన గుర్తు చేశారు. భూమి రికార్డుల లోపాలు పట్టాదారు పాస్ బుక్స్ జారీ ఆలస్యం సరిహద్దు వివాదాలు పొరపాట్ల సవరణల వంటి అంశాలు సంవత్సరాల తరబడి జాప్యం చేయడం వల్ల తీవ్ర కష్ట నష్టాలని ఎదుర్కొనవలసి వస్తుంది. ప్రభుత్వ పథకాల లబ్ది దూరం అవుతోంది. ఒక చిన్న నిర్లక్ష్యం నా యొక్క రైతు కుటుంబాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తుంది. ప్రజావాణి అనే ఆశా కిరణం కూడా వెలసిపోతే రైతు ఎవరిని ఆశ్రయించాలి? అనే ప్రశ్నలు వినిపించవలసి వస్తుంది.తప్పుడు నివేదికలు నిజాలు దాచి పెడుతున్నారా? జిల్లా కలెక్టర్ కు తప్పుడు నివేదికలు పంపుతున్న రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఆలస్యం కారణంగానే సమస్యలు పరిష్కారం కాకుండా వాయిదాలు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. "నిజ స్థితినీ దాచిపెట్టి" పై అధికారులకు తప్పు సమాచారం అందిస్తున్న అధికారులపై సస్పెన్షన్ వంటి కఠిన చర్యలు తీసుకుంటేనే వ్యవస్థ సరిదిద్దబడుతుంది. న్యాయాన్ని కాపాడవలసిందిగా ఆయన కోరారు. న్యాయాన్ని జాప్యం చేస్తే మా జీవనాధారాన్ని దెబ్బతీయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కలెక్టర్ ప్రత్యక్ష సమీక్ష అవసరం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రజావాణి దరఖాస్తులపై సమగ్ర సమీక్ష నిర్వహించి మొత్తం ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ పెరుగుతోంది. ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన సమయ పరిమితి నిర్ణయించి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రైతులు కోరుతున్నారు. ఫైల్ పురోగతిపై ప్రతి దరఖాస్తుదారునికి సంక్షిప్త సందేశం లేదా నిఖిత పూర్వక సమాచారం అందించే విధానాన్ని వెంటనే అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. పారదర్శకత లేకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని



నిర్వహించడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం చేయకపోతే ప్రజావాణి దరఖాస్తులను పారేయండి అని రైతుల ఉగ్రరూపం రైతుల ఆవేదన మా దరఖాస్తులకు విలువ లేకపోతే ప్రజావాణి పేరే ఎందుకు? న్యాయం చేయలేక పోతే ఆ దరఖాస్తులను ప్రాజెక్టు కాలువల్లో పారేయండి అంటూ వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన పరిపాలన వ్యవస్తే నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయని వారు అన్నారు.

**స్పందన కోసం ఆసక్తిగా ఎదురుచూపులు**

జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం వినిపించే ఈ వేదనకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందో ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. రైతు కన్నీటి విలువ తెలిసిన పరిపాలన తక్షణమే స్పందించి భూ బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల ఆశల వేదికగా నిలవాలంటే, "మూడు అంశాలు తప్పనిసరి "ఫైళ్ళకు వేగం, అధికారులకు బాధ్యత, బాధితులకు తక్షణ న్యాయం", ఇది అమలు కానిపక్షంలో రైతుల ఆవేదన మరింత తీవ్రమై ఆందోళనల దిశగా వెళ్లే అవకాశం ఉందని గ్రామాల్లో చర్చలు సాగుతున్నాయి. రైతు బతుకుతేనే గ్రామం బతుకుతుంది.

# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు.....

**- కుషాయిగూడ డిపో మేనేజర్ వేణుగోపాల్**



శ్రావణమాసం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కుషాయిగూడ డిపో నుండి వివాహాది శుభకార్యములకు విహార యాత్రలకు అద్దె ప్రాతిపదికన తక్కువ ధరలలో బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే రాష్ట్రంలోని మరియు ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గోవా, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలకు, విహారయాత్రలకు కూడా ప్రత్యేక బస్సులు నడపబడుతున్నవని తెలియజేశారు.కనీసం 30 మంది ప్రయాణికులు ఉన్నట్లయితే వారు కోరుకున్న చోటకి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. అంతేకాకుండా కుషాయిగూడ డిపో నుండి అంతర్రాష్ట్ర సర్వీసులకు రిటర్న్ జర్నీ టికెట్ బుక్ చేసుకుంటే వారికి టికెట్ చార్జీలో10% రాయితీ ఇస్తున్నట్లు తెలియజేశారు తిరుపతి, గుంటూరు, అమలాపురం, కందుకూరు,విజయవాడ లకు ఈ బస్సులు నడుపుతున్నామన్నారు. బస్సుల బుకింగ్ కై 9959226145,9493210071 సంప్రదించవచ్చున్నారు

# ఇళ్ల విక్రయాలు తగ్గాయ్.. కానీ హైదరాబాద్‌కు డిమాండ్



**ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగాలపై ఆందోళనతో కొనుగోలు దారులు అప్రమత్తత**

దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇళ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి . ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 91,729 యూనిట్లు విక్రయాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో నమోదైన 97,674 యూనిట్లతో పోలిస్తే ఇళ్ల విక్రయాలు 6 శాతం మేర తగ్గాయి. ఈ మేరకు హౌసింగ్ బ్రోకరేజ్ విభాగం ప్రోప్‌టైగర్ తన అధ్యయనంలో వెల్లడించింది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం ఇందుకు భిన్నంగా ఇళ్లకు డిమాండ్ పెరిగింది.



**ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 6 శాతం మేర తగ్గుదల**

| నగరం | 2023 (ఏప్రిల్-జూన్) యూనిట్లు | 2024 (ఏప్రిల్-జూన్) యూనిట్లు | మార్పు (%) |
|---|---|---|---|
| ముంబయి | 17,386 | 16,203 | -7% |
| ఢిల్లీ | 18,699 | 17,362 | -7% |
| బెంగళూరు | 13,121 | 11,951 | -9% |
| పుణే | 10,302 | 8,117 | -21% |
| కోల్‌కతా | 9,083 | 8,249 | -9% |
| అహ్మదాబాద్ | 4,960 | 3,967 | -20% |
| చెన్నై | 5,283 | 7,183 | +36% |
| హైదరాబాద్ | 11,513 | 13,196 | +15% |
| మొత్తం (8 నగరాలు) | 97,674 | 91,729 | -6% |

**నివేదక ప్రధాన సూచనలు**

పశ్చిమాసియాలో అనిశ్చితి పరిస్థితుల వల్ల కొనుగోలుదారులు అప్రమత్తత పాటిస్తున్నారు. ఏఐ ప్రభావంతో ఉద్యోగాలు పోవడం ఒక కారణంగా నిలిచింది.

## హైదరాబాద్‌కు డిమాండ్...

హైదరాబాద్‌తో పాటు చెన్నైలో ఇళ్ల విక్రయాలకు డిమాండ్ పెరిగింది. చెన్నైలో గరిష్టంగా 36 శాతం డిమాండ్ పెరిగి 5,283 నుంచి 7,183కు ఇళ్ల విక్రయాలు పెరిగాయి. హైదరాబాద్‌లో 15 శాతం వృద్ధితో 11,513 నుంచి 13,196 యూనిట్లు పెరిగాయి.

**చెన్నై**



5,283 (2023) → 7,183 (2024)

+36% వృద్ధి

**హైదరాబాద్**



11,513 (2023) → 13,196 (2024)

+15% వృద్ధి



# యాపిల్‌లో లేఆఫ్‌లు.. 'సిరి'పై ఎఫెక్ట్

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ దాదాపు 200 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. ఈ కోతలు ప్రధానంగా సిరి డిజిటల్ అసిస్టెంట్ , విజన్ ప్రో హెడ్‌సెట్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్ విభాగాల్లో జరిగాయి. ఇందులో విజన్ ప్రో హార్డ్‌వేర్ విభాగం నుంచి దాదాపు 100 పోస్టులు, సిరి, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాల నుంచి మరో 100 పోస్టులను తొలగించినట్లు తెలుస్తోంది. విజన్ ప్రో కోసం గేమింగ్ ఫీచర్లను డెవలప్ చేస్తోన్న విభాగాన్ని కంపెనీ పూర్తిగా మూసివేసింది.

కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు యాపిల్ స్పష్టం చేసింది. అయితే, సంస్థలో కొత్త ఉద్యోగాలను సృష్టించడంతో పాటు.. ఈ లేఆఫ్స్ వల్ల నష్టపోయిన సిబ్బంది సంస్థలోని ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొంది. యాపిల్ ప్రస్తుతం సిరి కోసం సరికొత్త ఏఐ ఆధారిత వెర్షన్‌ను డెవలప్ చేస్తోంది. దీనికి సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బంది అవసరం కావడంతో, ప్రస్తుత బృందంలో మార్పులు చేపట్టింది. అలాగే యాపిల్ డివైజ్‌లలో ఏఐ ఫీచర్లను పర్యవేక్షించే ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ఎక్స్‌పీరియన్స్ విభాగంలోనూ మార్పులు జరుగుతున్నట్లు సంస్థ తెలిపింది.

మరోవైపు, విజన్ ప్రో కోసం ఇమ్మెర్సివ్ వీడియోలకు మిలియన్ డాలర్ల ఖర్చవుతోంది. కానీ దీని వినియోగదారుల సంఖ్య పరిమితంగా ఉండటంతో కంపెనీపై ఆర్థిక ఒత్తిడి పెరిగింది. అందుకే ఇకపై సొంతంగా నిర్మించే కంటెంట్‌ను తగ్గించి, ఇతర తయారీ సంస్థలను ప్రోత్సహించాలని యాపిల్ నిర్ణయించింది. విజన్ ప్రో, విజన్‌ఓఎస్ (జఉంఱశీఉూ) డెవలప్‌మెంట్‌ను కొనసాగిస్తూనే, భవిష్యత్తులో 'స్మార్ట్ గ్లాసెస్' (రాఝుతీ +శ్రీఖుంంవం)పై యాపిల్ మరింత దృష్టి పెట్టనుంది. 2028 చివరి నాటికి కొత్త విజన్ ప్రో మోడల్‌ను తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది.

## ఎల్‌పీజీ పైప్‌లైన్‌కు గ్రీన్‌సిగ్నల్.. తెలంగాణకు అనుసంధానం



దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను కేంద్రం బలోపేతం చేస్తోంది. తాజాగా కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. రూ.7 వేల కోట్లతో దాదాపు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్‌ను విస్తరించేందుకు ప్రణాళిక వేస్తోంది. ఇందుకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించనుంది. గేల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ పైప్‌లైన్ నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది.

తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల మీదుగా ఈ ప్రాజెక్టును కేంద్రం నిర్మించనుంది. తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ (556 కిమీ), ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ (611 కిమీ), మహారాష్ట్రలోని షిక్రాపూర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ (633 కిమీ) వరకు ఎల్‌పీజీ పైప్‌లైన్‌లను విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారతదేశంలోని ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు చేరుతుంది.

ఈ ప్రాజెక్టుతో లాజిస్టిక్స్ ఖర్చులు, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలు తగ్గనున్నాయని కేంద్రం తెలిపింది.

# ఇంటి అప్పు.. వడ్డీ భారం తగ్గాలంటే

సొంతిల్లు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మైలురాయి. అత్యంత సుదీర్ఘమైన ఆర్థిక ప్రయాణం. ఇంటి రుణం తీసుకున్న ప్రతి మధ్యతరగతి కుటుంబం మనసులో మెదిలే అతి పెద్ద ప్రశ్న ఒకటి ఉంటుంది. బ్యాంకు వడ్డీ రేట్లలో మార్పులు వచ్చినప్పుడు లేదా మన చేతికి బోనస్ రూపంలో అదనపు సొమ్ము వచ్చినప్పుడు ప్రతి నెలా చెల్లించే వాయిదాలను తగ్గించుకోవాలా? లేక రుణ కాలపరిమితి తగ్గించుకోవాలా? అనేది.. ఇటీవలి ఆగస్టు 2026 పాలసీ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన రెపో రేటును 5.25 శాతంగా కొనసాగిస్తున్న తరుణంలో గృహరుణ గ్రహీతలకు తమ రుణ నిర్మాణాన్ని సమీక్షించుకోవడానికి ఇది సరైన సమయం మనకు ఏ మార్గం గరిష్ఠ లాభాన్ని ఇస్తుందో ఈ ప్రత్యేక కథనంలో లోతుగా విశ్లేషిద్దాం.



**ఈఎంఐ తగ్గిస్తే..**

మీ నెలవారీ బడ్జెట్ కష్టంగా ఉండి, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల జీవన వ్యయాలు పెరిగితే, ప్రతి నెలా ఈఎంఐ భారం తగ్గించుకోవడం తాత్కాలికంగా ఉపశమనాన్ని ఇస్తుంది.

ప్రతి నెల ఈఎంఐ తగ్గడం వల్ల మిగిలే సొమ్ము మీ బ్యాంకు ఖాతాలో మిగులు నిధులను పెంచుతుంది. ఈ మిగిలిన సొమ్మును అత్యవసర నిధి కోసం, ఎక్కువ వడ్డీ వసూలు చేసే క్రెడిట్ కార్డు అప్పు తీర్చేందుకు వాడుకోవచ్చు.

ప్రతి నెలా ఈఎంఐ తగ్గించుకుంటే, మీ రుణ కాలపరిమితి పెరిగిపోతుంది. ఇంటి రుణంపై వడ్డీ లెక్కలు మీ మిగిలిన అసలుపై రోజువారీగా లెక్కిస్తారు. కాలపరిమితి పెరిగే కొద్దీ బ్యాంకుకు మీరు చెల్లించే వడ్డీ భారం ఊహించని రీతిలో రూ.లక్షల్లో పెరుగుతుంది. చాలామంది ఈ విధంగా మిగిలిన సొమ్మును పొదుపు చేయకుండా అనవసరపు విలాసాలకు ఖర్చు చేయడం వల్ల మొత్తం రుణం అత్యంత ఖరీదైనదిగా మారుతుంది.

**కాలపరిమితి తగ్గితే..**

వడ్డీ రేట్లు తగ్గినప్పుడల్లా, మీ చేతికి అదనపు నగదు వచ్చినప్పుడల్లా ఈఎంఐని అలాగే కొనసాగిస్తూ, కాల పరిమితి తగ్గించుకోవడం అత్యంత లాభదాయకమైన వ్యూహం. వడ్డీ రేట్లలో స్వల్ప తగ్గింపు వచ్చినప్పుడు మీరు పాత ఈఎంఐనే చెల్లిస్తూ ఉంటే, అది మీ అసలును తగ్గిస్తుంది. దీనివల్ల రుణం తొందరగా తీరుతుంది.

ఉదాహరణకు మీరు రూ.50లక్షల రుణం తీసుకున్నారనుకుందాం.. కాలపరిమితి 20 ఏళ్లు. వడ్డీ రేట్లు తగ్గినప్పుడు లేదా మీ చేతికి బోనస్ రూపంలో కొంత సొమ్ము వచ్చినప్పుడు, మీరు ప్రతి ఏటా కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లిస్తుంటే.. మీ రుణ పరిమితి 4-5 ఏళ్ల ముందే ముగుస్తుంది. అంటే, బ్యాంకుకు చెల్లించాల్సిన దాదాపు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ వడ్డీ పూర్తిగా పొదుపు అయినట్లే. దీనివల్ల మీ సంపద వృథా కాకుండా మీ కుటుంబ భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది.

# వ్యక్తిగత రుణం ముందే తీరిస్తే

చేతిలో తగినంత నగదు ఉన్నప్పుడు, తీసుకున్న అప్పును గడువుకు ముందే చెల్లించాలని ఎవరైనా కోరుకుంటారు. ముఖ్యంగా వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండే వ్యక్తిగత రుణాల విషయంలో 'ముందస్తు చెల్లింపు' ఆర్థికంగా మంచి నిర్ణయమే. దీనివల్ల వడ్డీ భారం తగ్గడమే కాకుండా, ప్రతినెలా చెల్లించాల్సిన ఈఎంఐల ఒత్తిడి నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది.

రుణాన్ని తీర్చగానే క్రెడిట్ స్కోరు ఒక్కసారిగా పెరిగిపోతుందని చాలామంది భావిస్తుంటారు. కానీ, వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంటుంది. అప్పు తీర్చడం వల్ల మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడినా, క్రెడిట్ స్కోరుపై దాని ప్రభావం వెంటనే కనిపించకపోవచ్చు.

మీ క్రెడిట్ స్కోరు కేవలం అప్పులు లేకపోవడంపైనే ఆధారపడి ఉండదు. గతంలో మీరు అప్పులు ఎలా చెల్లించారు, ప్రస్తుతం ఎంత అప్పు ఉంది, ఎన్ని ఏళ్లుగా క్రెడిట్ కార్డు వాడుతున్నారు, మీ వద్ద ఎన్ని రకాల రుణాలు ఉన్నాయి వంటి అనేక అంశాలను క్రెడిట్ బ్యూరోలు లెక్కిస్తాయి.

ఒక వ్యక్తిగత రుణాన్ని ముందే తీర్చేసినప్పుడు, మీ క్రెడిట్ చరిత్ర నుంచి ఒక రుణ ఖాతా తగ్గిపోతుంది. తక్కువ క్రెడిట్ చరిత్ర ఉన్నవారికి, ఉన్న ఒక్క అప్పు తీరిపోతే.. క్రెడిట్ బ్యూరోల వద్ద విశ్లేషించేందుకు తగినంత సమాచారం ఉండదు. దీనివల్ల స్వల్పకాలంలో స్కోరు పెరగకుండా అలాగే ఉండటమో, లేదా కొద్దిగా తగ్గడమో జరగొచ్చు. రుణ సమాచారాన్ని బ్యాంకులు ప్రతి 15 రోజులకు ఒకసారి క్రెడిట్ బ్యూరోలకు నివేదించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మార్గదర్శకాలు చెబుతున్నాయి. బ్యాంకుల అంతర్గత ప్రక్రియల వల్ల మీ క్రెడిట్ నివేదికలో మార్పులు కనిపించేందుకు కొంత సమయం పట్టొచ్చు.

**తేడాలు గమనించండి..**

రుణాన్ని ముగించే క్రమంలో 'క్లోజ్డ్', 'సెటిల్డ్' అనే రెండు పదాలు చాలా కీలమైనవి. వీటి మధ్య తేడా తెలియకపోతే భవిష్యత్తులో కొత్త రుణాలు పొందడం కష్టమవుతుంది.

అసలు, వడ్డీ కలిపి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం బాకీని పైసా వదలకుండా చెల్లిస్తే, ఆ రుణాన్ని 'క్లోజ్డ్'గా పరిగణిస్తారు. ఇది మీ క్రెడిట్ రిపోర్టులో సానుకూలంగా కనిపిస్తుంది.





ఒకవేళ మీరు ఆర్థిక ఇబ్బందుల వల్ల పూర్తి అప్పు కట్టలేక, బ్యాంకుతో రాజీపడి కొంత మొత్తం తగ్గించుకొని, బాకీ చెల్లిస్తే, దానిని 'సెటిల్డ్'గా నమోదు చేస్తారు. అంటే మీరు తీసుకున్న అప్పును పూర్తిగా తిరిగి చెల్లించలేదని దీని అర్థం. ఇలాంటి రిపోర్టు ఉంటే, భవిష్యత్తులో బ్యాంకులు మీకు రుణాలు ఇవ్వడానికి ఇష్టపడకపోవచ్చు.

**ఇవి చూసుకోండి..**

రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత బాధ్యతాయుతమైన రుణగ్రహీతగా మరికొన్ని పనులు చేయాలి..

రుణాన్ని తీర్చి వేసిన వెంటనే బ్యాంకు నుంచి 'నో డ్యూ సర్టిఫికెట్' లేదా 'క్లోజర్ లెటర్' తప్పనిసరిగా తీసుకోవాలి. మీ అప్పు పూర్తయిందని చెప్పేందుకు ఇదే ప్రధాన ఆధారం.

అప్పు చెల్లించిన కొన్ని వారాల తర్వాత మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయండి. అందులో సదరు రుణ ఖాతా 'క్లోజ్డ్' అని ఉందో లేదో గమనించండి. ఒకవేళ అది ఇంకా 'యాక్టివ్'గా ఉన్నా లేదా పొరపాటున 'సెటిల్డ్' అని కనిపించినా వెంటనే క్రెడిట్ బ్యూరోకు ఫిర్యాదు చేయాలి.

కేవలం స్కోరు పెరుగుతుందన్న ఆశతో, అధిక వడ్డీ భారం మోస్తూ రుణాన్ని కొనసాగించడం సరైనది కాదు. వడ్డీ భారం తగ్గించుకోవడమే మీ మొదటి ప్రాధాన్యం కావాలి.

రుణాన్ని తొందరగా తీరిస్తే, మీపై ఉన్న భారాన్ని తగ్గించి, ఆర్థిక స్వేచ్ఛను ఇస్తుంది. స్కోరులో చిన్నపాటి మార్పులు సహజమే అయినా, దీర్ఘకాలంలో మీరు చూపే క్రమశిక్షణే మీ క్రెడిట్ స్కోరును పెంచుతుంది.

## ఆర్థిక లావాదేవీలకు 14 అంకెల గుర్తింపు

బ్యాంకు ఖాతా తెరిచినా, బీమా పాలసీ తీసుకున్నా, మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసినా.. ఇలా ప్రతిసారీ కేవైసీ పత్రాలు సమర్పించాల్సిందే. ఇది కొంత విసుగు తెప్పించే విషయమే. ఇప్పుడు దీనికి పరిష్కారంగా కేంద్రం కొత్త 14 అంకెల గుర్తింపు సంఖ్య సీకేవైసీని అందుబాటులోకి తెచ్చింది. మరి, దీని గురించి తెలుసుకుందామా..

గత నెలలో మీరు ఒక బ్యాంకులో ఆధార్, పాన్ కార్డు, చిరునామా ధ్రువీకరణ, ఫొటో ఇచ్చి ఖాతా ప్రారంభించారు.. ఇప్పుడు కొత్తగా ఒక బీమా పాలసీ తీసుకోవాలన్నా, లేదా మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయాలన్నా ఆ పత్రాలన్నీ ఏజెంటుకో, సంస్థకో ఇవ్వాల్సి వస్తోంది. చివరికి మీ పాత బ్యాంకు ఖాతా క్రియాశీలంగా కొనసాగాలన్నా మళ్లీ రీ-కేవైసీ పేరుతో ఇవే పత్రాలు అడుగుతుంటారు. ఇలా ప్రతిసారీ పత్రాలు సమర్పించే అవస్థలకు ముగింపు పలికే పరిష్కారమే

**ఈ 14 అంకెల సీకేవైసీ.**

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని సెర్సై నిర్వహిస్తున్న కేంద్ర కేవైసీ రికార్డు రిజిస్ట్రీ (సీకేవైసీఆర్) ద్వారా ఏకీకృత విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో మోసాలు, అక్రమ నగదు చలామణీ నిరోధక చట్టంలో భాగంగా దీనిని తప్పనిసరి చేశారు. ఆర్థిక సంస్థలతో లావాదేవీలు జరిపే ప్రతి ఒక్కరూ ఈ సీకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

**ఎలా పనిచేస్తుంది?**

మీరు ఏదైనా ఆర్థిక సంస్థలో తొలిసారి ఖాతా ప్రారంభించినప్పుడు సమర్పించిన కేవైసీ పత్రాలను పరిశీలించి, వాటిని నేరుగా సెర్సై డిజిటల్‌లో నమోదు చేస్తారు.

ఈ ప్రక్రియ పూర్తికాగానే మీ పేరు మీద జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా ఒక 14 అంకెల కేవైసీ ఐడెంటిఫికేషన్ నంబర్ (కేఐఎన్) కేటాయిస్తారు.

# తండ్రి బాటలో అడుగులు...

## తనదైన శైలిలో దూసుకెళ్తున్న సుస్మిత!

**'మన శంకర వరప్రసాద్ గారు'తో వెండితెరపై... 'జగమే సంగీతం'తో డిజిటల్ ప్రపంచంలోకి**

**ట్రై నెట్ న్యూస్**

**22 ఆగస్టు 2026**

